ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SATURDAY 29TH NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 239 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 29 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 239 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## జోగుగూడెంలో సర్పంచ్ పదవికి వేలం

- 20లక్షలకు దక్కించుకున్న వ్యక్తి
- ఆంజనేయ ఆలయానికి వినియోగిస్తామని వెల్లడి

ఖమ్మం,నవంబర్28 (అక్షరం న్యూస్)

తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సర్పంచి పదవి దక్కించుకోవడం కోసం పలువురు నేతలు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. పలుచోట్ల వేలం పాటలు

2వ పేజీలో..




## ఉడుపితో అనుబంధం విడదీయరానిది

- లక్ష కంఠ భగవద్గీత పఠనంలో మోడీ

బెంగళూరు,నవంబర్28 (అక్షరం న్యూస్))

ఉడుపి రావడం తనకు చాలా ప్రత్యేకమైంది అని ప్రధాని మోడీ అన్నారు. కర్ణాటకలోని ఉడుపిలో మోడీ పర్యటించారు. అంతకముందు భారీ ర్యాలీ నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపుల నుంచి ప్రజలు పూల వర్షం కురిపించారు. అనంతరం ఉడుపిలోని ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠానికి వచ్చారు. ఈ సందర్భంగా లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొన్నారు. జగద్గురు శ్రీ శ్రీ సుగుణెళింద్ర తీర్థ స్వామిజీ విశ్వగీత పర్యాయ.. ప్రధాని మోడీని సత్కరించారు. ఈ సందర్భంగా మోడీ

మిగతా 2వ పేజీలో..

# కెసిఆర్ దొంగదీక్షలతో తెలంగాణ రాలే

- ఉనికి కోసం దీక్షాదివస్ పేరుతో డ్రామాలు
- సోనియా దయవల్లనే తెలంగాణ సాకారం
- ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థుల త్యాగాలు మరువలేనివి
- బిసి రిజర్వేషన్ల అంశం ముగియలేదు
- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

హైదరాబాద్,నవంబర్ 28 (అక్షరం న్యూస్)

తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన దీక్ష కారణంగానే తెలంగాణ రాలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా తీసుకున్న నిర్ణయం వల్లనే తెలంగాణ సాకారమయ్యిందన్నారు. అంతేగానీ కెసిఆర్ దొంగ దీక్షలతో కాదని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారంఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదన్నారు. దీక్ష పేరుతో కేసీఆర్ ఎనిమిది రోజులు ఫ్లూయిడ్స్ తీసుకున్నారని.. దీక్ష పేరుతో కేసీఆర్ నాటకం చేశారని ఆరోపించారు. కేసీఆర్ దీక్ష చేసిన సమయంలో డాక్టర్స్ ఇచ్చిన రిపోర్టులను కేటీఆర్‌కు



పంపుతామని పీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్ దీక్షతో తెలంగాణకు వచ్చింది ఏంటని ప్రశ్నించారు. దీక్షా దివాస్ చేస్తోందని కోసం దీక్ష చేసినట్లు

తెలంగాణ ఉద్యమంలో చనిపోయింది ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలని తెలిపారు. కేసీఆర్ దీక్ష విరమిస్తే విద్యార్థులు పోరాటాన్ని కొనసాగించారని అప్పటి సంగతులను గుర్తు చేశారు. విద్యార్థుల ఆవేదన చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని తెలిపారు. కిరోసిన్ పోసుకున్న హరీష్ రావుకి అగ్గిపెట్టె దొరకలేదా అని ప్రశ్నించారు. ఫ్లూయిడ్స్ తీసుకుని ఐరోమ్ షర్మిల 16 ఏండ్లు దీక్ష చేశారన్నారు. ఉనికి కోల్పోయిన బీఆర్ఎస్ కోట్లాది రూపాయలతో విమర్శించారు. తెలంగాణ

మిగతా 2వ పేజీలో..

## యంగ్ ఇండియా స్కూల్స్ కాదు.. పురుగలన్నం లేకుండా కాపాడండి

**ఎక్స్ వేదికగా హరీష్ రావు డిమాండ్**



హైదరాబాద్,నవంబర్ 28

మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పుకుంటూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా నాణ్యమైన ఆహారం అందించలేని పరిస్థితి నెలకొన్నదని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పురుగులతో కూడిన అన్నం అందించిన ఘటనను గుర్తుచేస్తూ, ముందుగా ప్రభుత్వ

మిగతా 2వ పేజీలో..

## పంచాయితీ ఎన్నికలకు లైన్ క్లీయర్

- ఈ దశలో స్టే విధించలేమని స్పష్టీకరణ
- తామే ఎన్నికలు నిర్వహించాలని..స్టే ఎలా విదిస్తాం
- పిటిషనర్‌ను ప్రశ్నించిన ధర్మాసనం




హైదరాబాద్,నవంబర్28( (అక్షరం న్యూస్)

పంచాయతీ ఎన్నికల నిర్వహణపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ దశలో ఎన్నికలపై స్టే విధించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. సబ్ క్యాటగిరీ రిజర్వేషన్ లేనందుకు మీరు ఎన్నికలు రద్దు చేయాలని కోరుకుంటున్నారా..? అని పిటీషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ జీవో-46పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. 42 శాతం రిజర్వేషన్ జీవో విచారణ సమయంలో పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని తామే చెప్పినట్లు హైకోర్టు గుర్తు చేసింది. గతంలో 2009లో ఇదే తరహా పరిస్థితి వచ్చినప్పుడు జీహెచ్ఎంసీ ఎలక్షన్‌ను రద్దు చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలపగా.. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చాక కోర్టుల జోక్యం ఉండకూడదని ఈసీ అడ్వొకేట్ చెప్పుకొచ్చారు. అయితే, ఈ దశలో తాము ఎలాంటి జోక్యం చేసుకోలేమని మరోసారి స్పష్టం చేసింది. తామే ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించి, తామే స్టే ఎలా ఇస్తాం. అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. ఈ క్రమంలో డెడికేటెడ్ కమిషన్ రిపోర్టును బహిర్గతం చేసి కాపీ ఇవ్వాలని పిటిషనర్ న్యాయవాది కోరారు. అందుకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు తేల్చిచెప్పింది. సబ్ కేటగిరి రిజర్వేషన్లపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆరు వారాల్లోపు

మిగతా 2వ పేజీలో..



## అధికారాలను హరించేదిగా కేంద్ర విత్తన బిల్లు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2వ పేజీలో..

# కామారెడ్డిలో కవిత రైల్వే రోకో

- బిసిలకు 42 శాతం రిజర్వేషన్లకు డిమాండ్
- అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించిన పోలీసులు
- కాళేశ్వరంతోనిజామాబాద్‌కు ఒరిగిందేమీ లేదని వ్యాఖ్య
- నిజాం సాగర్ పూడికతీత పనులు వెంటనే చేపట్టాలి
- జుక్కల్ ప్రాంతంలో జిన్నింగ్ మిల్ ఏర్పాటు చేయాలి
- కామారెడ్డి పర్యటనలో జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్

కామారెడ్డి,నవంబర్28 (అక్షరం న్యూస్) కామారెడ్డిలో తెలంగాణ జాగృతి కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఈక్రమంలో నిరసన చేస్తున్న జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అడ్డుకున్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం రైల్‌రోకో నిర్వహించారు. కవిత పట్టాలపై బైఠాయించి ఆందోళన చేశారు. కార్యకర్తలను పోలీసులు అడ్డుకునే క్రమంలో తోపులాట జరిగి ఆమె చేతికి స్వల్ప గాయమైంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు



కవిత శుక్రవారంకామారెడ్డిలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డిలో కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రైలు రోకో నిర్వహించారు. ఆమెతో పాటు తెలంగాణ జాగృతి నాయకులు రైలు పట్టాలపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కవితను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కవిత డిమాండ్ చేశారు. అనంతరం వారు ట్రాక్‌పై కూర్చొని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మరోవైపు అప్రమత్తమైన కామారెడ్డి పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందితో కలిసి జాగృతి నేతలను అక్కడ నుంచి తప్పించే ప్రయత్నం చేస్తుండటంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో కవితను అరెస్ట్ చేశారు. ఈ పెనుగులాటలో కవిత చేతికి స్వల్ప గాయమైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇస్తామని హామీ

మిగతా 2వ పేజీలో..



## ప్రధానితో భారత అంధుల క్రికెట్ జట్టు

టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత అంధుల క్రికెట్ జట్టు గురువారం ప్రధాని నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలుసుకుంది. ప్రపంచకప్ విజేతగా నిలిచిన భారత జట్టును ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేకంగా అభినందించారు. ఆటోగ్రాఫ్స్ చేసిన బ్యాట్‌ను ఈ సందర్భంగా భారత్ బృందం ప్రధానికి బహుమతిగా అందజేసింది.జట్టు సభ్యులకు ప్రధాని స్వీట్లు తినిపించడంతో పాటు ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు. ఆరు దేశాలు పోటీపడిన ప్రపంచకప్‌లో ఫైనల్లో నేపాల్‌ను ఓడించి భారత్ ఛాంపియన్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ జట్టుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన

మిగతా 2వ పేజీలో..

# కామారెడ్డిలో కవిత రైల్వే రోకో

➤ మొదటి పేజీ తరువాయి

ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేవలం 17 శాతం రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలకు వెళ్లడం దారుణమన్నారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీలు అడ్డుకుంటూ కుట్రలు చేస్తున్నాయని కవిత ఆరోపించారు. ఇకపోతే కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత షాకింగ్ కామెంట్స్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు ఒరిగిందేమీ లేదని విమర్శలు చేశారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూడికతీతను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. నిజాంసాగర్ టూరిజం, కౌలాస్ కోట ఓ స్పాట్‌గా ఏర్పాటు చేయాలని సూచించారు. మొంథా తుఫానుతో జిల్లాలో పత్తి రైతులు నష్టపోయారని చెప్పుకొచ్చారు. జుక్కల్ ప్రాంతంలో జిన్నింగ్ మిల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. జిన్నింగ్ మిల్ కోసం జాగృతి పోరాటం చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల అనుమతి పేరుతో డబ్బులు తీసుకోవద్దని సూచించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ నియోజకవర్గంలో ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. సర్పంచ్ ఎన్నికల్లో యువత ముందుకు వచ్చి ఆయా సమస్యలపై పార్టీలను ప్రశ్నించాలని సూచించారు. రోడ్ల కోసం ఆందోళన చేస్తుంటే జుక్కల్ ఎమ్మెల్యే యువకుల మీద కేసులు పెట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. యువతపై నమోదైన కేసులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. 317 జీవోతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ సర్కార్ వెంటనే ఉద్యోగులను తిరిగి స్వస్థలాలకు పంపించాలని సూచించారు. గొర్రెల కోసం డీడీలు కట్టి చాలా మంది అప్పుల పాలయ్యారని పేర్కొన్నారు. అర్హులకు వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని కోరారు. ఆటోవాళ్లకు వేల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# ప్రధానితో భారత అంధుల క్రికెట్ జట్టు

➤ మొదటి పేజీ తరువాయి

దీపిక సారథ్యం వహించింది. సత్యసాయి జిల్లా అమరాపురం మండలం తంభాలట్టికి చెందిన దీపిక.. ప్రపంచకప్ విజయంతో ప్రధానిని కలుసుకుంది. తమ జట్టు సాధించిన ట్రోఫీని ప్రధాని నరేంద్ర మోదీకి చూపించింది. ఈ సందర్భంగా సుమారు 45 నిమిషాల పాటు జరిగిన ఇష్టాగోష్ఠిలో దీపిక, పాడేరు యువ క్రికెటర్ కరుణ కుమారి.. మోదీతో మాట్లాడారు. దీపిక పాటలు బాగా పాడుతుందని తెలిసి ఆమెను మోదీ ఒక పాట పాడాలని కోరారు. దాంతో దీపిక శివుని భక్తి గీతం పాడగా.. ఆమెను మోదీ అభినందించారు. కొన్ని క్రికెట్ బంతులపై జట్టు సభ్యులు మోదీ సంతకాలు తీసుకున్నారు.

# కెసిఆర్ దొంగదీక్షలతో తెలంగాణ రాలే

➤ మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ నాటకం ఆడారని.. ఇప్పుడు దీక్షా దివాస్ పేరుతో మళ్ళీ సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీక్షా దివాస్‌ను పక్కన పెట్టి సోనియా గాంధీకి పాలాభిషేకాలు చేయాలని హితవుపలికారు. తెలంగాణలో కేసీఆర్, ఆయన పార్టీకి నూకలు చెల్లిపోయాయని భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయమని కేసీఆర్‌కు అర్థమైందని.. అందుకే ఆయన బయటకు రావడం లేదంటూ కామెంట్స్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై మహేష్ గౌడ్ స్పందిస్తూ.. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కోర్టుకు వెళ్తామన్నారు. ఇంద్రా సహానీ, కృష్ణమూర్తి కేసులను ఛాలెంజ్ చేస్తామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశం ముగిసిపోలేదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పెంపు కోసం బీజేపీ అడ్డు పడుతోందని ఆరోపించారు. ఈ విషయంపై బీసీ నాయకులు.. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ఇండ్లకు వెళ్ళి ప్రశ్నించాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడాలని ఎంపీలకు విన్నవించినట్లు తెలిపారు. హిడ్మా, గణపతి ప్రజాసేవ కోసం త్యాగం చేశాని పీసీసీ చీఫ్ అన్నారు. లొంగిపోదామని వచ్చే మావోయిస్టులకు అవకాశం ఇవ్వాలన్నారు. లొంగిపోదాం అనుకునే మావోయిస్టులు తెలంగాణకు రావచ్చని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ వాళ్లు మతం పేరుతో విషం నింపుతున్నారని మండిపడ్డారు. మతాల పేరుతో చిచ్చు పెట్టినన్ని రోజులు ఇండియా ముందుకు పోదని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు.

# పంచాయితీ ఎన్నికలకు లైన్ క్లీయర్

➤ మొదటి పేజీ తరువాయి

కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం హుకుం జారీ చేసింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో 46పై అభ్యంతరంపై వ్యక్తం చేస్తూ గురువారం వెనుకబడిన కులసంఘాలు ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశాయి. అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కేటాయించాలని పిటిషనర్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. బీసీలలో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ఈక్రమంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. ఎన్నికల ప్రక్రియ మొదలైనందున ఈ దశలో స్టే విధించలేమని తేల్చి చెప్పింది. నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎందుకు సవాల్ చేస్తున్నారని ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది.

# ఢిల్లీ కాలుష్యంపై ప్రణాళిక ఏదీ

**మోడీపై మరోమారు రాహుల్ విమర్శలు**

**పార్లమెంటులో చర్చిస్తామని వెల్లడి**

న్యూఢిల్లీ,నవంబర్28 దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం ముప్పు తిప్పలు పెడుతోంది. స్వచ్ఛమైన గాలి లేక నగర వాసులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వృద్ధులు, పిల్లల పరిస్థితి అయితే మరీ దయనీయంగా మారింది. అనేక ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారు. ఇక ప్రజలు బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. ప్రస్తుతం వాతావరణం మరింత దారుణంగా తయారైంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని ఢిల్లీ వాసులు కలిసి తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు. ఢిల్లీలో జీవించలేక పోతున్నామని వాపోయారు. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఢిల్లీలో అత్యవసర ఆరోగ్య పరిస్థితిని విధించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఢిల్లీ కాలుష్యంపై చర్చ జరగాల్సిందేనని కోరారు. నేను కలిసిన ప్రతి తల్లి నాకు ఒకటే చెప్పారు. బిడ్డలు విషపూరిత గాలిని పీల్చుకుంటున్నారని. నీరసించి పోవడమే కాకండా భయపడు తున్నారని చెప్పారు. ఆందోళనగా ఉంటున్నారని వాపోయారు. మోడీ జీ.. భారతదేశ పిల్లలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మీరెలా మౌనంగా ఉండగల్గుతున్నారు? మీ ప్రభుత్వానికి ఎందుకు అత్యవసర ప్రణాళిక లేదు. జవాబుదారీతనం లేదా? అంటూ రాహుల్ గాంధీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితిని పరిష్కరించడానికి దేశానికి ఒక కార్యాచరణ ప్రణాళిక అవసరమన్నారు. మన పిల్లలు స్వచ్ఛమైన గాలికి అర్హులు- సాకులు, పరధ్యానాలు కాదని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చర్చ జరపాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. డిసెంబర్ 1 నుంచే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. నవంబర్ 30న ఆల్ పార్టీ మీటింగ్ జరగనుంది.

# అధికారాలను హరించేదిగా కేంద్ర విత్తన బిల్లు

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

హైదరాబాద్,నవంబర్ 28 రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను హరించే విధంగా కేంద్ర విత్తన బిల్లు ఉందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. కేందప్రభుత్వం తీసుకువచ్చిన విత్తన ముసాయిదా బిల్లుపై మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు.. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీలో సెంట్రల్ డ్రాఫ్ట్ సీడ్స్ బిల్లు-2025 రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. విత్తన ముసాయిదా బిల్లుపై సర్టిఫికేషన్ అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలను నియంత్రించాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేకపోతే ఎలా సాధ్యమని ప్రశ్నించారు. విత్తన ముసాయిదా బిల్లుపై అభ్యంతరాలు, సవరణలు రాష్ట్ర ప్రభుత్వం తరపున పంపాలని అధికారులకు మార్గనిర్దేశర చేశారు. జిల్లాల వారీగా రైతు సమావేశాలు నిర్వహించి సంబంధిత అధికారులు అభిప్రాయ సేకరణ చేయాలని ఆదేశించారు. పంట నష్ట పరిహారం విషయంలో విత్తన ముసాయిదా బిల్లులో స్పష్టత లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన కేంద్ర ముసాయిదా విత్తన బిల్లుపై అభ్యంతరాలు, సవరణలు గట్టిగానే తెలుపుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు.

## జోగుగూడెంలో సర్పంచ్ పదవికి వేలం

➤ మొదటి పేజీ తరువాయి

సాగుతున్నాయి. గ్రామపంచాయితీ అభివృద్ధి కోసం అంటూ గ్రామ పెద్దలు ధరలు నిర్ణయిస్తున్నారు. ఈ క్రమంలోనే పలు చోట్ల ఆ పదవిని బహిరంగ వేలం వేస్తున్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం జోగుగూడెం పంచాయతీ సర్పంచి పదవికి బహిరంగ వేలం వేశారు. వేలంలో ఏడుగురు అభ్యర్థులు పోటీపడగా.. వారిలో అత్యధికంగా ఒకరు రూ.20లక్షలకు సర్పంచి పదవిని దక్కించుకున్నారు. గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి వేలంలో వచ్చిన నగదు ఖర్చు

చేయనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. పూర్తిగా గిరిజన గ్రామమైన జోగుగూడెంలో 1350 మంది జనాభా ఉండగా. 800 మంది ఓటర్లు ఉన్నారు. రెండో దశలో ఈగ్రామంలో పోలింగ్ జరగనుంది. ఈనెల 30 నుంచి నామినేషన్ల పక్రియ ప్రారంభమవుతుంది. సర్పంచి పదవికి వేలం పాట అనంతరం గ్రామస్థులు సంబరాలు చేసుకున్నారు.

# పెద్దపల్లి జిల్లాలో రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి



పెద్దపల్లి రూరల్ నవంబర్ 28 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లాలో విషాదం నెలకొంది. ట్రాక్టర్ డ్రైవర్‌గా పనుల కోసం ఎఫ్‌సీఐకి ఉదయం బైక్‌పై వెళ్తున్న ఓ వ్యక్తిని వెనుక నుంచి ఓ కారు వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన పిడుగు గోపాల్ ఎఫ్సీఐలో ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. రోజు వారి మాదిరిగానే శుక్రవారం కూడా తన బైక్ పై పనికి వెళ్తున్న క్రమంలో అందుగులపల్లిలోని ఇంటి నుంచి బయలు దేరి గ్రామసమీపంలోని పెట్రోల్ పంపు దాటుతున్న క్రమంలో పెద్దపల్లి వైపు నుంచి గోదావరిఖనివైపే వెళ్తున్న కారు వెనుక నుంచి వేగంగా ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైక్ వెళ్తున్న పిడుగు గోపాల్ ఎగిరి రోడ్డు పై పడిపోవడంతో తలకు తీవ్రగాయాలై అధిక రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య సరోజన తో పాటు రమ్య, హిందు అనే ఇద్దరు కూతుర్లున్నారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేశ్ ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పెద్దపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు

# మెట్రో ప్రయాణికులకు శుభవార్త

**స్టేషన్లలో వస్తువుల స్టోర్‌కు స్మార్ట్ లాకర్లు**

హైదరాబాద్,నవంబర్28 హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. ప్రయాణంలో భాగంగా మోసుకెళ్లాల్సిన అవసరం లేదు అనుకునే సమాన్లను మెట్రో స్టేషన్లలోనే స్టోర్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తోంది . అన్ని మెట్రో స్టేషన్లలో స్మార్ట్ లాకర్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేసింది. అందులో భాగంగా ముందుగా ఏడు స్టేషన్లలో స్మార్ట్ లాకర్లను శుక్రవారం ప్రారంభించింది. హైదరాబాద్ నగరంలోని ఏడు మెట్రో స్టేషన్లలో ఆన్-డిమాండ్ స్మార్ట్ స్టోరేజ్ లాకర్ల సౌకర్యంను ప్రారంభించింది. హైదరాబాద్ మెట్రో స్టేషన్లలో ప్రయాణికులకు సౌకర్యం పెంచటంతో పాటుగా యుటిలిటీ ఆధారిత సేవలను విస్తరించడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా అభివర్ణిస్తున్నారు. హెల్మెట్లు, సామాను, షాపింగ్ బ్యాగులు, బ్యాక్‌ప్యాక్‌లు సహా ఇతర వ్యక్తిగత వస్తువులను సురక్షితంగా భద్రపరచడం దీని ఉద్దేశం. దీంతో ప్రయాణికులు ఎలాంటి ప్రయాస లేకుండా ప్రశాంతంగా ప్రయాణించే అవకాశం కలుగుతుంది. స్మార్ట్ లాకర్స్ ప్రారంభ కార్యక్రమం ఉప్పల్ మెట్రో స్టేషన్‌లో జరిగింది. టక్కీట్ స్మార్ట్ లాకర్లు సౌకర్యవంతమైన స్టోరేజ్ అనుభవాన్ని అందిస్తాయి. ప్రయాణికులు మూడు విధాలుగా కేవలం 30 సెకన్లలోపు స్మార్ట్ లాకింగ్ చేయవచ్చు. తొలుత స్మార్ట్ లాకర్ల సేవలు 7 స్టేషన్లలో లభ్యమవుతున్నాయి. అవి: మియాపూర్, అమీర్‌పేట్, పంజాగుట్ట, ఎల్ బి నగర్, ఉప్పల్, పరేడ్ గ్రౌండ్, హై-టెక్ సిటీ.

# ఇమ్రాన్ మరణవార్త పుకార్లు మాత్రమే

**తాలిబన్ ప్రభుత్వం కుట్ర అన్న ఇమ్రాన్ సన్నిహితుడు**

ఇస్లామాబాద్,నవంబర్28 పాకిస్తాన్ మాజీ ప్రధాని, తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ వ్యవస్థాపకుడు ఇమ్రాన్ ఖాన్ మరణ పుకార్లు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఈ క్రమంలో ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఆయన సహచరుడు ఫవాద్ చౌదరి కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ నేషనల్ మీడియా ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫవాద్ చౌదరి మాట్లాడుతూ.. ఇమ్రాన్ మరణ పుకార్లు తాలిబన్ల కుట్ర అని పేర్కొన్నారు. ఈ సంవత్సరం ప్రారంభంలో ఆఫ్ఘన్ తాలిబాన్ చీఫ్ ముల్లా హైబతుల్లా హత్యకు గురయ్యారని పాకిస్తాన్ మీడియా కథనాలు ప్రచురించింది. దీనికి కౌంటర్‌గా ఇమ్రాన్‌ను జైల్లో చంపేశారంటూ ఇప్పుడు ఆఫ్ఘాన్ తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. ఇమ్రాన్ ఖాన్ మరణంపై ఊహాగానాలు ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ మధ్య తప్పుడు సమాచార ఎదురుకాల్పుల్లో భాగమని స్పష్టం చేశారు. అయితే షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం ఇమ్రాన్ ఖాన్‌కు భయపడుతోందని అన్నారు. జైల్లో ఆయన ధైర్యంగా ఉన్నారని.. జైలు అధికారులు కూడా ఇమ్రాన్ మరణ పుకార్లను ఖండించారని గుర్తు చేశారు. పాకిస్తాన్ ప్రభుత్వం ఇమ్రాన్ ఖాన్‌కు భయపడుతోంది కాబట్టే ఆయన ఫోటోలు విడుదల చేయడం లేదని ఎద్దేవా చేశారు. పాకిస్తాన్?లో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా ఇమ్రాన్ ఖాన్ గత ఎన్నికలలో సాధించిన దానికంటే ఎక్కువ సీట్లు సాధిస్తాడని ధీమా వ్యక్తం చేశారు.

# యంగ్ ఇండియా స్కూల్స్ కాదు.. పురుగలన్నం లేకుండా కాపాడండి

➤ మొదటి పేజీ తరువాయి

పాఠశాలల్లో పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు ప్రశ్నించారు. సీఎంగా, విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నిసార్లు సమీక్షలు జరిపారో, విద్యార్థులకు కల్తీ ఆహారం పెడుతున్న వారిపై ఇప్పటిదాకా ఎన్ని చర్యలు తీసుకున్నారో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామని అన్న మాటలు ఎక్కడికి పోయాయి? మీ మాటలకు విలువ లేదు, ఆచరణలో దిక్కులేదని హరీష్ రావు విమర్శించారు. పాఠశాలల్లో ఆహార నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేస్తూ, బడిలో చదువుకోవాల్సిన విద్యార్థులే రోడ్ల మీదకు వచ్చి 'పురుగులన్నం మాకు వద్దు' అని నిలదీస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రెండు సంవత్సరాలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్కాంలతోనే నిండిపోయిందని, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టలేదని హరీష్ రావు ఆరోపించారు. కొమరం భీం ఆసిఫాబాద్ ఘటనపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# ఉడుపితో అనుబంధం విడదీయరానిది

మాట్లాడుతూ.. ఉడుపి జనసంఘ్, భారతీయ జనతా పార్టీకి సుపరిపాలన నమూనాకు కర్మభూమిగా పేర్కొన్నారు. 1968లో ఉడుపి ప్రజలు జనసంఘ్ నుంచి వీఎస్.ఆచార్యను మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నుకున్నారని గుర్తుచేశారు. ఉడుపిలో కొత్త పాలనకు ప్రజలు పునాది వేశారని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, సన్యాసులు, పండితులు, వివిధ రంగాలకు చెందిన పౌరులతో భగవత్ గీతను ఏకగ్రీవంగా పారాయణం చేయించారు. ఇక ఈ కార్యక్రమానికి హాజరైన పిల్లలు దగ్గర నుంచి చిత్రాలను సేకరించాలని భద్రతా సిబ్బందిని, పోలీసు సిబ్బందిని మోడీ కోరారు.

# ప్రేమ అని నమ్మి మోసపోయి అస్తమించిన గణేష్

- తండ్రి వేదన. తల్లి రోదన
- హృదయ విధాయక సంఘటన
- చేతికి అందిన కొడుకు పోయి తండ్రి రోదన తల్లి వేదన
- ఆ తండ్రిని ఓదార్చేది ఎవరు
- కన్నతల్లి కన్నీటి బరువు తీర్చేది ఎవరు
- యువత మీకొక కనువిప్పు కనిపించేటివి
- మంచివి కావు కనపడకూడనివి చెడ్డవి కావు
- మోసపోతే జీవితాలే చీకటిమయం

యువత తస్మాత్ జాగ్రత్త



ఓదెల /పెద్దపల్లి నవంబర్ 28(అక్షరం న్యూస్ )

ప్రేమ అని మోసపోయి అస్తమించిన ఓ గణేష్ తనకే తలకోరివి పెడతాడు అనుకున్నా తండ్రి కొడుకు స్థితిని అంటించి కన్నీటి పర్వతమైన ఓ తండ్రి కథ ఓ తల్లి గుండె కోత ఆ తల్లిని ఓదార్చే ది ఎవరు తండ్రి మౌన గుండె కు బరువు దించేది ఎవరు . ప్రేమ పేరుతో. మోసపోయి ఇలా రాలిపోవాల్సిందేనా కన్నతల్లిదండ్రులకు కడుపు కోత .ఇలాంటి సంఘటనలు జరగకుండా యువత జాగ్రత్తగా ఉండాలని ఓదెల గ్రామంలో చోటుచేసుకుంది స్థానిక వివరాలకు వెళితే ఓదెల గ్రామానికి చెందిన వార్త రిపోర్టర్ చెరుకు శంకరయ్య దంపతులకు ఒకే ఒక కొడుకు చెరుకు గణేష్ అల్లరి ముద్దుగా పెంచి పెద్ద చేసి ఉన్నత చదువులకు పంపించి చేతికి అందుతాడు అనుకున్నా కొడుకు ప్రేమ అనే మాయలో పడి విలవిల లాడి చివరికి తన ప్రాణాన్ని వదిలేసిన సంఘటన పలువురిని కంటతడి పెట్టించింది శుక్రవారం అంత్యక్రియల్లో భాగంగా ఓ సుందరమైన దృశ్యం ఆవిష్కరించిందిసూర్యాస్తమయం ఆకాశాన్ని ఎర్రగా అస్తమిస్తున్న ఆ సాయంత్రము%ౌ% ఓదెల గ్రామం అంతా నిశ్శబ్దంలో మునిగిపోయింది. ఆకులు ససలాడినా శబ్దం వినిపించని స్థబ్దత. ఆ నిశ్శబ్దాన్ని చీల్చేది ఒక్కటే%ౌ% బంధువుల రోదనలు.గ్రామం మధ్యలో కట్టెల దిబ్బ. దాని పక్కనే మోకాళ్లపై కూర్చొని ఉన్న తన తండ్రి ౹చెరుకు శంకర్. జర్నలిస్ట్‌గా ఎన్నో సంఘటనలు రాసిన ఆయన చేతిలో ఈరోజు తన జీవితంలోని అత్యంత బాధాకరమైన కథే పడింది.చేతికందుకొని పెంచిన కొడుకును%ౌ% ఇప్పుడు అదే చేతులతో అగ్నికి అప్పగించాల్సిన క్రూరమైన వాస్తవం.కొడుకుది నిశ్చలమైన ముఖం చూస్తూ శంకర్ కళ్లలో ప్రశ్నలు వరదలా ఉబికాయి "ఎందుకిలా జరిగింది ఇంకొంచెం ఆగి ఉంటే ఏమయ్యేది%ౌ%? చివరిసారి నన్ను ఎందుకు పిలవలేదురా బిడ్డాకానీ సమాధానాలు ఎక్కడ?పిల్లల్లా ఏడ్వాలని అనిపించేది%ౌ% కానీ కన్నీళ్లు కూడా మాటల సవ్వడి వినిపించని మౌనంగా జారిపడుతున్నాయి.ఒకప్పుడు ఆయన వేళ్లను పట్టుకుని నడవడం నేర్చుకున్న ఆ చిన్న చేతులుఈరోజు అదే చేతులను శంకర్ గారే శాశ్వత నిద్రలోకి పంపిస్తున్నారు.ఆ దృశ్యం చూసిన ఏ తండ్రికైనా హృదయం పగిలిపోతుందిఅంత్యక్రియల ముందు, గొంతు దడదడలాడుతూ ఆయన ఒక్క మాట మాత్రమే అన్నాడు"కొడుకు కన్నా ముందు తండ్రి వెళ్లాలి%ౌ% ఈ పీడ ఏ తండ్రికి రావొద్దు."ఆ మాట విన్న వెంటనే అక్కడున్న ప్రతి ఒక్కరి హృదయం కన్నీటి పర్వతమైందిఎవరి చెంపపై కన్నీళ్లు జారాయో వారికి తెలియలేదు.ఆ బాధ ఒక్క కుటుంబానిది కాదు%ౌ% అక్కడ ఉన్న ప్రతివాడిదైంది.జీవితం ఎంత నాజూకో%ౌ% ఎంత అనిశ్చితమో ఒక క్షణం మన ప్రపంచాన్ని మట్టుపెట్టగలదని ఈ సంఘటన కళ్లకు కట్టినట్టుగా చూపించింది.తండ్రి బాధ పెద్ద పర్వతం.ఆ పర్వతం ఎత్తు తండ్రికే తెలుస్తుంది.అయినా ఆ బాధను 10 మందికి పంచుకుంటే%ౌ% కాస్త బరువు తగ్గుతుంది.జీవితం విలువను గుర్తించే హృదయాలు పెరుగుతాయి.ఇది ఒక్క కుటుంబం కన్నీటి గాథ కాదు%ౌ%ప్రతి తండ్రి కొడుకు బంధం ఎంత అమూల్యమో గుర్తు చేసే కథ

## కుటుంబ నియంత్రణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు.



కరీంనగర్/జమ్మికుంట/నంబర్ 28/అక్షరం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నవంబర్ 21 నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు నాన్‌స్కాల్పెల్ వేసెక్టమీ (ఎన్ ఎస్ వి) పక్షోత్సవాలను నిర్వహిస్తుంది,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలో ఈరోజు నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నాన్‌స్కాల్పెల్ వేసెక్టమీ (ఎన్ ఎస్ వి) కుటుంబ నియంత్రణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున జమ్మికుంటలో నిర్వహిస్తున్న కుటుంబ నియంత్రణ శిబిరాన్ని డాక్టర్ చందు సందర్శించారు,ఈ సందర్భంగా ఆపరేషన్ చేసుకోవడానికి వచ్చిన వ్యక్తులకు కోత కుట్టు లేని నాన్‌స్కాల్పెల్ వేసెక్టమీ (ఎన్ ఎస్ వి) ఆపరేషన్ పై అవగాహన కల్పించడంతోపాటు ఆపరేషన్ తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారికి క్లుప్తంగా వివరించారు.శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించడంలో పురుషులు ముందుండాలని సూచించారు. అర్హులైన పురుషులు నవంబర్ 29 వ తేదీ డిసెంబర్ 1వ తేదీ రోజులలో జమ్మికుంట ప్రభుత్వ సివిల్ హాస్పిటల్,డిసెంబర్ 2 మరియు 4 తేదీలలో హుజరాబాద్ ఏరియా హాస్పిటల్ లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకోగలరని ఇటువంటి కుటుంబ నియంత్రణ శిబిరాలను అర్హులైన పురుషులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ చందు కోరారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి,,సూపర్వైజర్ సదానందం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చెకుముఖి పోటీలో లింగంపేట మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ




కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 28/ అక్షరంన్యూస్ :

జన విజ్ఞాన వేదిక వారి ఆ ధ్వర్యంలో కామారెడ్డి లో నిర్వహించిన సై న్స్ చెకుముకి పోటీల్లో లింగంపేట్ మైనారి టీ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థు లు తమప్రతిభనుచాటి రాష్ట్రస్థాయి పోటీ కి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ వెంకట రాములు తెలిపారు ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థి శ్రీ హరి 9వ తరగతి విద్యార్థి ముఖేష్ నాసర్ లు జిల్లా స్థాయిలో మొదటిస్థానాన్ని సంపా దించి డిసెంబర్ 3వ వారంలో కరీంనగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపికయ్యారని తెలిపారు ఈ సందర్భంగాపాఠశాల ప్రిన్సిప ల్ వెంకటరాములతో పాటుఅధ్యాపక బృం దం విద్యార్థులకు అభినందనలు తెలిపారు

## ప్రాణాలు పోతున్న పట్టించుకోరా కమిషనర్ గారు

- పన్నుల వసూలు పైన ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యల పైన లేదా ?



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 28/అక్షరం న్యూస్:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి డౌన్ లో అటు రిలయన్స్ పెట్రోల్ పుంపు ముందు, బస్టాండ్ కి వెళ్లే దారిలో బ్రిడ్జి డౌన్ లో ప్రమాదకరంగా ఉన్న గుంతలు గత కొంత కాలంగా అలాగే ఉన్నాకూడా అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా మున్సిపాలిటీ అధికారులు వ్యవహారిస్తున్నారు. గతంలో అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇంటిపన్నులు నల్ల పన్నులు, ట్రేడ్ లైసెన్స్ లు టైం కి వసూలుచేస్తున్నారు. కానీ అనేక చోట్ల ఇలాంటి చిన్న చిన్న గుంతలు పడి ప్రజలు వాహనదారులు ఇబ్బది పడుతుంటే పట్టించుకోరా మరమ్మత్తులు చేయడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారు. పన్నుల వసూలు పైన ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యల పైన ఎందుకు లేదని అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రధాన రహదారులను పట్టించుకునే వారే లేరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ కమిషనర్ అధికారులు ఎలాంటి ప్రమాదాలు జరగకముందే మరమ్మతులు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని పట్టణ ప్రజలు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే వాహనదారులు కోరుతున్నారు.

## సంపత్ నందిని పరామర్శించిన బిజెపి నాయకులు



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 28(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రంలో ని ప్రముఖ సినిమా డైరెక్టర్ సంపత్ నంది తండ్రి నంది కిష్టయ్య మృతి చెందడం జరిగింది కుటుంబాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి పరామర్శించారు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజెసి ధైర్యం చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నల్ల మనోహర్ రెడ్డి గారు జిల్లా ఉప అధ్యక్షులు చౌదరి మహేందర్ మరియు ఓదెల మాజీ ఎంపీపీ కునారపు రేణుకా దేవి బిజెపి ఓదెల మండల ఉపాధ్యక్షులు రామినేని రాజేంద్ర ప్రసాద్ గారు మాజీ సర్పంచ్ లు పల్లె ఓదెలు తాజ్ ఉద్దీన్ మాటూరి వెంకట స్వామి బిజెపి యువ నాయకులు దాత రాకేష్ పటేల్ ఎర్ర వెల్లి అనిల్ రావు గారు కరెంగుల నవీన్ రామినేని శివ రాచర్ల అశోక్ గారు కలికోట పవన్ కోట నాగేశ్వర్ పాల్గొనడం జరిగింది

## పరామర్శ



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 28(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రంలో వార్త పత్రిక రిపోర్టర్ చెరుకు శంకర్ కుమారుడు మృతి చెందిన విషయం తెలుసుకొని ఓదెల స్వగ్రహవానికి విచ్చేసి చెరుకు శంకరయ్యను పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి . మృతి చెందిన గణేష్ కు నివాళులు అర్పించి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరచి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ చేతికి అంది నా కొడుకు ఇలా కావడం దురదృష్టకరమని దీనిపై సమగ్రమైన విచారణ జరిపించి ఈ ఆత్మహత్యకు ప్రేరేపించిన వ్యక్తులను పట్టుకొని శిక్షించాలని అన్నారు ఈ కార్యక్రమంలో

బిజెపి నాయకులు నల్ల మనోహర్ రెడ్డి గారు జిల్లా ఉప అధ్యక్షులు చౌదరి మహేందర్ మరియు ఓదెల మాజీ ఎంపీపీ కునారపు రేణుకా దేవి బిజెపి ఓదెల మండల ఉపాధ్యక్షులు రామినేని రాజేంద్ర ప్రసాద్ గారు మాజీ సర్పంచ్ లు పల్లె ఓదెలు తాజ్ ఉద్దీన్ మాటూరి వెంకట స్వామి బిజెపి యువ నాయకులు దాత రాకేష్ పటేల్ ఎర్ర వెల్లి అనిల్ రావు గారు కరెంగుల నవీన్ రామినేని శివ రాచర్ల అశోక్ కలికోట పవన్ గారు కోట నాగేశ్వర్ పాల్గొన్నారు

## మండలంలో సర్పంచ్‌కు 44, వార్డు సభ్యులకు 47 నామినేషన్లు..



జనగామ జిల్లా/రఘునాథపల్లి./( అక్షరం న్యూస్)

నవంబరు 28: మండలంలోని ఏడు నామినేషన్ కేంద్రాలలో రెండవ రోజయిన శుక్రవారం సర్పంచ్లుగా 44 మంది, వార్డు సభ్యులుగా 47 మంది నామినేషన్లను దాఖలు చేశారు. కోమల్ల సర్పంచ్ అభ్యర్థిగా తాటికొండ వెంకటేష్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు.

## ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా....

- ప్రజల ఆశీస్సులతో పోటీ చేస్తున్న..
- ఆశీర్వదించండి గ్రామానికి సేవ చేస్తా
- బుడిగే భాగ్య - పర్శరాములు గౌడ్



కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 28 (అక్షరం న్యూస్)

మల్లాపూర్ గ్రామ ప్రజలు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆశీస్సులతో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని మీ అందరి ఆశీస్సులు ఉండాలని తెలంగాణ జాగృతి నాయకులు బుడిగే భాగ్య - పర్శరాములు గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... గ్రామ అభివృద్ధి కోసం చిన్న మేనిపెస్టో రిలీజ్ చేశారు.గ్రామ ప్రజలు గెలిపిస్తే ఊర్లో కోతుల బెడద, దహన సంస్కారాలకు రూ..3000, సిసి రోడ్ల మరమ్మత్తులు అభివృద్ధి దిశగా ప్రణాళిక పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక సహాయం గ్రామంలో ఎలక్ట్రికల్ లైట్లు చీకటి రహిత సమస్యలు వెంటనే పరిష్కారం పేద కుటుంబాల కోసం ప్రత్యేక సహాయ కార్యక్రమాలు పక్షపాతం లేకుండా పారదర్శక పాలన ప్రజలకు ప్రతి క్షణం అందుబాటులో ఉంటాను గ్రామస్తుల సహకారం తమకు తప్పకుండా ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## జీపీ ఎన్నికల నిర్వహణ సాఫీగా జరిగేటట్లు తగిన ఏర్పాట్లు చేయాలి

- జిల్లా ఎన్నికల పరిశీలకులు రవికిరణ్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 28: ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కాగా అమలు కావాలని, అలాగే జీపీ ఎన్నికల నిర్వహణ సాఫీగా జరిగేటట్లు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు రవికిరణ్ అన్నారు. మండలంలోని నిడిగొండ. కంచనపల్లి, రఘునాథపల్లిలోని నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల పరిశీలకులు రవికిరణ్, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా. అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ శుక్రవారం సందర్శించి నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి సం దేహాలు ఉన్న వెంటనే నివృతి చేసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జడ్పీసిఇవో మాదురి షా. డీఆర్డీవో వసంత, ఎంపిడివో గార్లపాటి శ్రీనివాసులు, తహసీల్దార్ పణి కిషోర్, ఎంపివో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

- బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు భూంపల్లి సురేందర్ రావు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -28(అక్షరం న్యూస్ )

పంచాయతీ ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త శక్తివంచన లేకుండా పని చేసి పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్‌లుగా, వార్డు మెంబర్లుగా గెలిపించాలని ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ అధ్యక్షులు భూంపల్లి సురేందర్ రావు అన్నారు. శుక్రవారం

ముస్తాబాద్ మండల కేంద్రంలోని జీకే పంక్షన్ హాల్ లో వారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో అందరం కలిసికట్టుగా పనిచేసి అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగురవేయాలని దిశా నిర్దేశం చేశారు. పలువురు బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని వీటిని ప్రజలకు వివరించాలని సూచించారు.పంచాయతీ ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త శక్తివంచన లేకుండా పని చేసి పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్‌లుగా, వార్డు మెంబర్లుగా గెలిపించాలన్నారుకేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ఎండగట్టాలన్నారుఈ సమావేశం లో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు,మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు, మాజీ సెస్ డైరెక్టర్లు ఏనుగు విజయ రామారావు,కొమ్ము బాలయ్య, మాజీ ఏ ఎం సి చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్,మాజీ జడ్పీ కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా, మాజీ ఏ ఎం సి చైర్మన్లు యాది మల్లేష్, శీలం జనాబాయి,బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షురాలు డబ్బేడ రేణుక, మహిళా నాయకురాలు కుర్ర సావిత్రి, ముస్తాబాద్ పట్టణ మహిళా నాయకురాళ్లు భాగ్య లక్ష్మి, మెంగని స్వర్ణ లత, మాజీ ఎంపీపీ శంకర్, మాజీ సర్పంచ్ ఎల్లం, మాజీ సర్పంచ్ లు మాజీ ప్రజాప్రతినిధులు మండల యువత అధ్యక్షులు బీఆర్ఎస్వి అధ్యక్షులు నాయకులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ కుటుంబ సభ్యులు మండలం లోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు అన్ని గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుల నిర్వాహకుల బైండోవర్



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -28(అక్షరం న్యూస్ )

స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ముస్తాబాద్ మండలము లో బెల్ట్ షాప్ లు నిర్వహిస్తున్న నిర్వాహకులను స్థానిక పోలీస్ స్టేషన్ లో బెల్ట్ దుకాణాల నిర్వాహకులను పోలీసులు బైండోవర్ చేశారు. అంతేగాక మద్యం అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని వారిని హెచ్చరిస్తూ కౌన్సెలింగ్ కూడా ఇచ్చారు.మద్యం విక్రయిస్తూ బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వ్యక్తిని ఎస్ఐ గణేష్ అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తి వద్ద నుంచి మద్యం బాటిళ్ల ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ తెలిపారు. మండలంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

# నేరాల నియంత్రణ కై విజిబుల్ పోలీసింగ్ అవసరం డిసిపి రామ్ రెడ్డి




ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 28(అక్షరం న్యూస్)

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసినా నూతనంగా వచ్చిన పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి డిసిపిగా నూతన బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా పోత్కపల్లి పోలీస్ స్టేషన్కు వచ్చిన డిసిపి రామ్ రెడ్డికి ఎస్సై దీకొండ రమేష్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు అనంతరం డిసిపి

పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ కేసులలో సిజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ సిబ్బందిని అడిగి పిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందిని ఎస్సై దికొండ రమేష్ అడిగి తెలుసుకున్నారు

### డిసిపి రామిరెడ్డి మాట్లాడుతూ

పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి బాధితుల సమస్యను తెలుసుకొని బాధితులకి సమస్యల పరిష్కారం పై భరోసా నమ్మకం కల్పించాలని అన్నారు చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని . స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని , స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి, సమస్యత్మక గ్రామాల, సరిహద్దు ప్రాంత వివరాలు, రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను అడిగి తెలుసుకున్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి అక్రమ రవాణా, సరఫరా, నిల్వ, సేవించే వారిపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని డిసిపి అధికారులకు సూచించారు. అనంతరం డిసిపి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ , సుల్తానాబాద్ సీఐ జి సుబ్బారెడ్డి , ఎస్ఐ దీకొండ రమేష్ , పోలీస్ సిబ్బంది ఉన్నారు పాల్గొన్నారు



## సరిహద్దు చెక్ పోస్ట్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలి

- సి ఐ మొగిలి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -28(అక్షరం న్యూస్ )

సరిహద్దు చెక్ పోస్ట్ ల వద్ద అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సిరిసిల్ల రూరల్ సి ఐ మొగిలి అన్నారు. శుక్రవారం ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట్రావు పల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను సిరిసిల్ల రూరల్ సి ఐ మొగిలి, స్థానిక ఎస్ ఐ గణేష్ తో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మద్యం, డబ్బు సరఫరా కాకుండా సరిహద్దుల్లో పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. చెక్ పోస్ట్ ల వద్ద అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ రవాణాను అడ్డుకోవాలని సిబ్బందికి ఆదేశించారు.రు. 50 వేల కంటే ఎక్కువ నగదు సరైన ఆధారాలు లేకుండా తీసుకువెళ్తే సీజ్ చేయాలని, అత్యవసర అవసరాలకు డబ్బులు తీసుకెళ్లేవారు సరైన పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ఎన్నికల నియమావళిని అందరూ పాటించాలని, తనిఖీలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారుశాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ తనిఖీల్లో సీఐ మొగిలి,ఎస్ ఐ గణేష్. చెక్ పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపినుండికాంగ్రెస్ పార్టీలోకి చేరినముదేలి గ్రామ యువకులు



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 28/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండల కేంద్రంలోని ముధేలి గ్రామబిజెపిపార్టీకి చెందిన15 మంది యువ కులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు గురువారం వారిని కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజక వర్గంలోఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చేస్తున్నఅభివృద్ధి పనులకు ప్రజలకొరకు అమలు చేస్తున్న సంక్షేమపథకాలకు ఆకర్షి తులై కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లువారు తెలి పారుకాంగ్రెస్ పార్టీ బలోపేతానికిఎల్లవేళ లా కష్టపడి పనిచేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొ న్నారు.

## నిరుద్యోగుల కోసం యాదవ ట్రస్ట్ బృహత్ ప్రణాళిక




పెద్దపల్లి టౌన్ నవంబర్ 28 అక్షరం న్యూస్

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో యాదవ చారిటేబుల్ ట్రస్ట్ తన తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం పెద్దపల్లిలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అపూర్వ స్పందన లభించింది. ఈ నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా నిరుద్యోగుల కోసం ట్రస్ట్ ఒక బృహత్ ప్రణాళికను ట్రస్ట్ ప్రకటించింది.ఇందులో భాగంగా, నిరుద్యోగ యువతకు నిరంతరం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఇకపై ప్రతి నాలుగు నెలలకు ఒకసారి వివిధ శాఖలకు సంబంధించిన ఉద్యోగ నియామక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు యాదవ చారిటేబుల్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్ తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతలో 80 నుంచి 85 శాతం మంది ఇంటి వద్దే ఉండి సంపాదించడానికి ఆసక్తి చూపుతున్నందున, వారి కోరిక మేరకు ముఖ్యంగా రాబోయే మార్చి మాసం నాటికి పెద్ద మొత్తంలో దాదాపు 5 వేల వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగాలను అందించాలని ట్రస్ట్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. యాదవ చారిటేబుల్ ట్రస్ట్ తీసుకున్న ఈ నిర్ణయం పెద్దపల్లి జిల్లా నిరుద్యోగులకు గొప్ప ఊరటనిస్తుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు.యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ట్రస్టు సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల నిర్వాహకులు,ట్రస్ట్ నాయకులు సందనవేన రాజేందర్ యాదవ్,బత్తిని లక్ష్మణ్ యాదవ్, మల్లెత్తుల నాగరాజు యాదవ్,తమ్మడ బోయిన ఓదెలు యాదవ్,సభ్యులు ఎలుక కొమరయ్య,తువ్వ సతీష్ తోపాటు ట్రస్ట్ సభ్యులు,జిల్లాలోని యువతీ యువకులు, తదితరులు పాల్గొన్నారు

## పూలేకు భారతరత్న ఇవ్వాలి

- జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ స్వామి వివేక్ పటేల్



పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 28 అక్షరం న్యూస్‌బీ

సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలేకు దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ఇవ్వాలని బీసీ జాతీయ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ డిమాండ్ చేశారు. పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం పూలే విగ్రహనికి పూలమాలలు వేసి నివాళిలార్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 8,9,10 తరగతుల పాఠ్య పుస్తకాల్లో పూలే, సావిత్రిబాయిపూలే జీవిత చరిత్రను పొందుపర్చాలన్నారు. బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే దేశంలో అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళా ఉద్ధరణకు కృషిచేసి సమాజంలో సగభాగం ఐన మహిళలు అభివృద్ధి చెందకుండా సమాజం అభివృద్ధి చెందదని ఆయన చెప్పారని గుర్తుచేశారు. అందరికి చదువు ముఖ్యమని బాలికలకు సైతం పాఠశాలలను నిర్మించారన్నారు. ఈకార్యక్రమంలో కోమిటిపల్లి రాజేందర్ నేత, బాలసాని నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రామగుండంకు 800 మెగావాట్ల థర్మల్ యూనిట్ రావడం పట్ల కొలిపాక సుజాత ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం బి థర్మల్ పవర్ స్టేషన్ స్థానంలో 800 మెగావాట్ల కొత్త థర్మల్ యూనిట్ నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొలిపాక సుజాత ఆధ్వర్యంలో ఎఫ్సిఐ క్రాస్ రోడ్ లో శుక్రవారం రాత్రి బానసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ కృషి వల్లనే ఇది సాధ్యమైందని మాజీ కార్పొరేటర్ కొలీపాక సుజాత అన్నారు. ఎన్టిపిసి మాజీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రామ్ కిషన్ శ్రీపతిరావు మాట్లాడుతూ పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని ఎమ్మెల్యే మక్కాన్సింగ్ నెరవేర్చుకున్నాడని దీంతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొలిపాక మల్లయ్య మంగళంపల్లి రామనారాయణ టి పద్మ శంకర్ డాక్టర్ దుర్గం నరసయ్య జి సత్యనారాయణ కొమ్ము గోపాల్ పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఎఫ్సిఐ క్రాస్ రోడ్ షాపింగ్ ఏరియాలోని వ్యాపారులకు వినియోగదారులకు స్వీట్లు అందజేశారు.

## ప్రజల ఆశీస్సులతో పోటీ చేస్తున్న ఆశీర్వదించండి గ్రామానికి సేవ చేస్తా

- సర్పంచ్ అభ్యర్థి బంగారు రమేష్



పెద్దపల్లి రూరల్, నవంబర్ 28 అక్షరం న్యూస్:
గ్రామ ప్రజల ఆశీస్సులతో సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేస్తున్నానని మీ అందరి ఆశీస్సులు ఉండాలని ప్రజా నాయకుడు బంగారు రమేష్ అన్నారు రాష్ట్రంలో జరుగుతున్న మొదటి విడత ఎన్నికలలో భాగంగా శ్రీరాంపూర్ మండల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ముదిరాజ్ కులానికి చెందిన బంగారు రమేష్ అంగరంగ వైభవంగా డప్పు చప్పులతో అంబేద్కర్ విగ్రహం నుండి 100 మీటర్ల దూరం వరకు ర్యాలీగా వచ్చి శ్రీరాంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం లో తన నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అందజేయడం జరిగింది. తదనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను గెలిపించాలని కోరుకుంటూ శ్రీరాంపూర్ గ్రామ ప్రజలకు అందరికీ అన్నివేళలా అందుబాటులో ఉంటూ నిష్పక్షపాతంగా అందరికీ సేవ చేస్తానని విజయ రమణారావు ప్రియ శిష్యునిగా మీ ముందుకు వస్తున్నానని తమరు నన్ను మంచి మెజార్టీతో గెలిపించాలని కోరుకుంటున్నాను అని ఆయన మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ సబ్బని రాయమల్లు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ సర్పంచ్ మాదాసు సతీష్, మాజీ ఎంపిటిసి పొట్యాల మొండయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు అభిమానులు యువత అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం ఎమ్మెల్యే కాంతారావు





మద్నూర్ /నవంబర్ 28 (అక్షరం న్యూస్ - కామారెడ్డి)
కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన తర్వాత ఏలే మల్లికార్జున్ , జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మొదటిసారి నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి నర్సింగ్ రావు పల్లి సర్కిల్ దగ్గర ఘన స్వాగతం పలికారు.నర్సింగ్ రావు పల్లి సర్కిల్ నుండి పిట్లం సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ వరకు కార్యకర్తల జేజేలు,అభిమానుల కేరింతలు, టపాసుల మోతలు, డీజే పాటలు, డప్పు చప్పుళ్ల నడుమ భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు.భారీ ర్యాలీతో బయలుదేరి మార్గమధ్యలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు.సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారికి సన్మాన సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు.మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా వేదిక మీద ఏర్పాటు చేసిన వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులకు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.డీసీసీ నియామక ప్రక్రియ మొదలయిన నాటి నుండి తనకు మద్దతు ఇచ్చి అండగా నిలిచి సంపూర్ణ సహకారం అందించిన లిజుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారికిలి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇది ఒక సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవం అని అన్నారు.అధిష్టానం తన మీద విశ్వాసం ఉంచి అప్పగించిన ఈ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని, నాయకులు, కార్యకర్తల అభీష్టం మేరకు అందరి సలహాలు, సూచనలు పాటిస్తూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.



జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ డీసీసీ అధ్యక్షులుగా ఏలే మల్లికార్జున్ గారిని నియమించబడటం జుక్కల్ నియోజకవర్గానికి గర్వకారణమని అన్నారు.ఒక సామాన్య కార్యకర్త జిల్లా అధ్యక్షుడుగా ఎంపిక కావడం పట్ల జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపిందని. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు గుర్తింపు, గౌరవం లభిస్తుందని చెప్పడానికి మల్లికార్జున్ గారి నియామకమే గొప్ప ఉదాహరణ అని చెప్పారు. మల్లికార్జున్ గారు నిబద్ధత కలిగిన నాయకుడు అని,ఆయన సారథ్యంలో కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.జుక్కల్ నియోజకవర్గానికి ఇంతటి ప్రాధాన్యత ఇచ్చినందుకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి బహుమతిగా ఇద్దామని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తానని, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపించాలని కోరారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతీ ఇంటికి చేరవేసే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ సన్మాన సభకు నియోజకవర్గం నలుమూలల నుండి నాయకులు,కార్యకర్తలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విలువలతో కూడిన జీవనమే పురోగతికి మార్గం

- మండల విద్యాధికారి సురేందర్
- ముగిసిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు




పెద్దపల్లి టౌన్ నవంబర్ 28 అక్షరం న్యూస్
జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలు-2025 జిల్లా స్థాయి పోటీలు శుక్రవారం పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఎంఈఓ సురేందర్, మాజీ ఎంఈఓ డానియల్, జిల్లా చెకుముకి కన్వీనర్ లక్ష్మణ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి శాస్త్రీయ వైఖరిని అభివృద్ధి చేసుకోవాలని,మూఢనమ్మకాలు, డ్రగ్స్, బెట్టింగ్స్ వంటి దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని సురేందర్ హితవు పలికారు. శాస్త్రీయ దృక్పథంతోనే మంచి పౌరులుగా ఎదగడం, పురోగతి సాధ్యమవుతుందని డానియల్ స్పష్టం చేశారు, అలాగే శాస్త్రీయ జ్ఞానంతో పాటు విలువలతో కూడిన జీవన నైపుణ్యాలు అలవర్చుకోవాలని లక్ష్మణ్ సూచించారు. జిల్లాలోని 14 మండలాల నుండి మొత్తం 78 మంది విద్యార్థులు పాల్గొనగా, మంథని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మంథని జిహెచ్ఎస్ తెలుగు మీడియం, అంతర్గాం కేజీబీవీ రెసిడెన్షియల్,ప్రయివేటు పాఠశాలల నుండి సోక్రటిక్ హార్ట్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ ఏడాది రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు డిసెంబర్ మూడో వారంలో కరీంనగర్ జిల్లాలో జరగనున్నాయని, జిల్లా విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరుకావాలని నిర్వాహకులు ఆహ్వానించారు. జిల్లా నలుమూలల నుండి పోటీలకు హాజరైన విద్యార్థులకు భోజన వసతిని ఏర్పాటు చేసిన దేవేందర్ సింగ్‌కు నిర్వాహకులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రత్నం, సైన్స్ ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి, జేవీవీ సభ్యులు షకీల్, జై.శ్రీ విష్ణు, స్వామి, ఎండి. రహీం, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావ్ బా పూలే జీవితం అందరికీ ఆదర్శం..ప్రణవ్..

- విద్య సమాన హక్కు అని నినదించిన వ్యక్తి.
- ఆయన ఆశయాలు అందరికి స్ఫూర్తిదాయకం.
- హుజురాబాద్ లోనీ ఒక సర్కిల్ కు పూలే పేరు.
- 1కోటి.50లక్షలతో హుజురాబాద్ పట్టణంలోని 4 జంక్షన్ ల అభివృద్ధికి కృషి.



కరీంనగర్/హుజురాబాద్/నవంబర్ 28/అక్షరం న్యూస్:
సమాజంలో అణగారినవర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహొన్నతమైన వ్యక్తి మహాత్మా జ్యోతిరావుబా పూలే అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం 136వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని సివిల్ హాస్పిటల్ ముందు గల ప్రధాన చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమని,ఆది అందరి హక్కు అని,అక్షరాస్యత అందరికి అందాలని కొట్లాడారని,ఆయన స్ఫూర్తితో హుజురాబాద్ నియోజకవర్గంలోనీ ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు.ఇటీవల విడుదల అయిన 15కోట్ల అభివృద్ధి నిధుల్లో భాగంగా హుజురాబాద్ పట్టణంలో కోటి ముప్పై లక్షలతో 4 ప్రధాన చౌరస్తాలను అభివృద్ధి చేస్తున్నామని దాంట్లో ఒకదానికి జ్యోతి బా పూలే పేరు పెడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పూలే అభిమానులు,పలు సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పూర్వనిడిగొండ జీపీలో కలపాలని తూర్పుగూడెం వాసుల ఆందోళన

- **పడమటి గూడెం వాసులు మోసం చేశారని ఆరోపణ**
- **జిల్లా కలెక్టరు కు పిర్యాదు**



జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్)నవంబరు 28:
పడమటిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న తూర్పుగూడెంను తిరిగినిడిగొండ గ్రామ పంచాయతీలో కలపాలని తూర్పుగూడెం ప్రజలు శుక్రవారం ఆందోళన చేపట్టి..నినాదాలు చేశారు. ఈ మేరకు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. 2018 వరకు పడమటిగూడెం, తూర్పుగూడెం నిడిగొండ జీపీ పరిధిలోనే ఉండేవి. 2019లో పడమటిగూడెం, తూర్పుగూడెంను కలిపి పడమటిగూడెం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు. దీంతో 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికలలో పడమటిగూడెంకు చెందిన మల్రెడ్డి పద్మను సర్పంచ్గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2019లో తూర్పు, పడమటిగూడెం ప్రజల ఒప్పందం ప్రకారం.. ఈ సారి పంచాయతీ ఎన్నికలలో తూర్పుగూడెంకు చెందిన వారిని సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలి. కానీ అందుకు విరుద్ధంగా పడమటిగూడెం వాసులు ఈ సారి కూడా వారే సర్పంచ్ గా నామినేషన్ వేయడంతో, రెండు గూడెం వాసుల మధ్య సర్పంచ్ పదవి విషయంలో వివాదం చోటు చేసుకుంది. దీంతో తూర్పుగూడెం వాసులంతా ఏకమై..ఇక నుంచి మేము పడమటిగూడెం జీపీ పరిధిలో ఉండే ప్రసక్తే లేదని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. తిరిగి తూర్పుగూడెంను నిడిగొండ జీపీలోనే కలపాలని నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల పిరియడ్ లో ప్రభుత్వం నుంచి వచ్చిన నిధుల నుండి ఒక్క పైసా కూడా తూర్పుగూడెంకు ఖర్చు చేయలేదని ఆరోపించారు. అప్పటి ఒప్పందం ప్రకారం ఈ సారి సర్పంచ్ పదవిని తూర్పుగూడెం వాసులకు కేటాయించకుం డా పడమటిగూడెం వాసులు మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ ఎన్నికలలో ఓటు హక్కును వి నియోగించుకోకుండ నిరసన వ్యక్తం చేస్తామని తూర్పుగూడెం వాసులు తెలిపారు. కార్యక్రమంలో యేరువా ప్రభాకర్ రెడ్డి, గాదె సుధాకర్ రెడ్డి, జోసప్ రెడ్డి, మరియమ్మ, లింగారెడ్డి, మేకల విజయరాణి, ఉడుముల రాజిరెడ్డి, శౌ రెడ్డి, బాపు, తదితరులు పాల్గొన్నారు.

## మానేరు వాగుపై ఉన్న చెక్ డ్యాం కూలిపోవడంపై బిఆర్ఎస్ నాయకులు అబద్ధపు ఆరోపణలు మనుకోవాలి

- **బిఆర్ఎస్ ప్రభుత్వం కమిషన్ల కోసం నాణ్యత లేకుండా చెక్ డ్యాములను నిర్మించి కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు.**
- **కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, దేశిని కోటి పొనగంటి మల్లయ్య,**



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 28/అక్షరం న్యూస్: జమ్మికుంట మండలం పరిధిలోని తనుగుల, శంభునిపల్లి గ్రామాల పరిధిలో ఉన్న చెక్ డ్యాం కూలిపోవడంపై బిఆర్ఎస్ నాయకులు అబద్ధపు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కమిషన్లను దృష్టిలో పెట్టుకొని నాణ్యత లేకుండా చెక్ డ్యాములను నిర్మించడం వల్లనే చెక్ డాం కూలిపోయిందని కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, పొనగంటి మల్లయ్య అన్నారు. జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక ప్రభుత్వాన్ని ఏ విధంగానైనా బద్నాం చేయాలనే ఉద్దేశంతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో నిర్మించిన చెక్ డ్యాములను కమిషన్లకు కక్కుర్తి పడి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించారని, ఆ తప్పులు ఎక్కడ బయటపడతాయో అనే భయంతో చెక్ డ్యాం ను ఇసుక మాఫియా చేసేవారు బాంబులు పెట్టి ధ్వంసం చేశారని ఆరోపణలు చేస్తున్నారు. బిఆర్ఎస్ నాయకులు చేసే ఆరోపణలు ఎలాంటి వాస్తవం లేదని గతంలో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో చెక్ డ్యాం లు నాణ్యత లోపంతో కిందకు కుంగి పోయాయి. వారు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని వారు చేసిన తప్పులను ఒప్పుకొని ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. ప్రభుత్వ అధికారులకు రాష్ట్ర మంత్రులకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కాకకుండా తక్షణమే చెక్ డాం మరమ్మత్తుల కోసం ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, మార్కెట్ డైరెక్టర్. గడ్డం దీక్షిత్, మాజీ కౌన్సిలర్, శ్రీపతి నరేష్, మహిళా కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షురాలు. పూదరి రేణుక, తోట స్వప్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్ణాటక ప్రాంతానికి చేరుకున్న ఎల్లారెడ్డి అయ్యప్ప స్వాములు



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 28/ అక్షరంన్యూస్:
శబరిమల మహాపాదయాత్ర లో భాగంగా ఈనెల3నఎల్లారెడ్డి పట్టణ కేం ద్రంలోని అయ్యప్ప ఆలయంనుండి బయ లుదేరిన గురువినయ్ గురుస్వామివసంత్ గురుస్వాముల ఆధ్వర్యంలో శుక్రవారం తె లంగాణఆంధ్ర రాష్ట్రాలను గాని కర్ణాటక రాష్ట్రానికి చేరుకున్నట్లు తెలిపారు అనంత రం వారు తమిళనాడురాష్ట్రంలోకి ప్రవేశిం చనున్నట్లు తెలిపారు అయ్యప్ప స్వాము లు భూపాల్ గురుస్వామి6వపాదయాత్ర ప్రవీణ్ గురు స్వామి 3వ పాదయాత్ర 14-12-202న అఖిలాండకోటి బ్రహ్మాండ నా యక అయ్యప్ప స్వామి దర్శనం తర్వాత తిరుగు ప్రయాణం చేస్తామని తెలిపారు.



## చలికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై గురుకులాల విద్యార్థులకు అవగాహన



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/నవంబర్ 28/ అక్షరంన్యూస్:
విద్యార్థులు చలికాలంలో వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీ సుకోవాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఠా కూర్ అన్నారు శుక్రవారం మండల కేంద్రం లోనితెలంగాణ మైనారిటీ ఎస్సీ ఎస్టీ బాలు ర గురుకులపాఠశాలల విద్యార్థులకు వైద్య పరీక్షలునిర్వహించారుపలువురికి అవసర మైనమందులనుఅందజేశారు ప్రతి రోజు స్నానం చేయాలని శుభ్రమైన ఎండలో ఆరే సిన దుస్తులను ధరించాలని విద్యార్థులకు సూచించారుఅనంతరంవంటశాలనువిద్యా ర్థుల కోసంవండినమధ్యాహ్నభోజన వంట లను పరిశీలించిసంతృప్తి వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ బాలరా జు సబ్ యూనిట్ ఆఫీసర్ గోవింద్ రెడ్డి హె చ్ఈఓ జనార్దన్ రెడ్డి ఏఎన్ఎంఇందిరా సం యుక్త ఆశవర్కర్ లావణ్య గురుకుల పాఠ శాలల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్ప పడిపూజ



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 28/ అక్షరంన్యూస్:
ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని జంగమాయిపల్లి గ్రామంలో ఎల్లారెడ్డి వ్య వసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజి త వెంకట్ రామ్ రెడ్డి నివాసంలో శ్రీశ్రీశ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి వారి పడిపూజ కా ర్యక్రమాన్ని పూజారి శ్రీనివాస్ రావు శుక్రవా రం ఘనంగా నిర్వహించారు ఉదయం 11 .30 గంటల నుండి అయ్యప్ప రజిత వెంక ట్ రామ్ రెడ్డి దంపతులు అయ్యప్పస్వామి పంచంలోహ విగ్రహానికి అభిషేకాలు నిర్వ హించారుమధ్యాహ్నం2గంటలకు18 మెట్ల పడిని వెలిగించి అయ్యప్పకు హారతులు ఇ చ్చారు అనంతరం మాలధారణ చేసిన అ య్యప్పస్వాములకుబిక్ష ఏర్పాటుచేసి స్వా మిపాదంతీసుకున్నారుఈసందర్భంగా 18 వమెట్టురాజేందర్ నాథ్ నారికేలా గురుస్వా మిని ఎల్లారెడ్డి అయ్యప్ప ఆలయ పూజారి శ్రీనివాస్ గురు స్వామిని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్ రామ్ రెడ్డి దంప తులు శాలువాతో సత్కారించి ఆశీర్వాదా లుతీసుకున్నారు ఈ కార్యక్రమంలో అయ్య ప్పఆలయ కమిటీ ఉపాధ్యక్షులుకృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాథ్ ప్రతిని ధులు శ్రీనివాస్ఈశ్వరగౌడ్ మురళి తరుణ్ స్వామి అయ్యప్పలు పాల్గొన్నారు.

## జాబ్ మేళాతో యువతకు ఉపాధి


- **యాదవ చారిటబుల్ ట్రస్ట్ జాబ్‌మేళాలో 173మందికి ఉపాధి**
- **యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్**




పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 28 అక్షరం న్యూస్‌బీ
నిరుద్యోగ యువతీయువకులకు జాబ్ మేళాతో ఉపాధి అవకాశాలు లభిస్తాయని యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ అన్నారు. యాదవ చారిటబుల్ ట్రస్ట్ 9వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లాకేంద్రంలోని యాదవ భవన్‌లో శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. తొలుత శ్రీకృష్ణుడికి జ్యోతి ప్రజ్వాలన చేసినంతరం, ట్రస్ట్ ప్రార్థన గీతం ఆలకించినంతరం జాబ్‌మేళాను ప్రారంభించారు. ఈ జాబ్‌మేళాలో 16కంపెనీలు పాల్గొనగా 893మంది నిరుద్యోగులు హాజరయ్యారు. ఇందులో 173మంది ఉద్యోగులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి ఇంటర్వ్యూలు నిర్వహించగా, వారిలో ప్రతిభ కనబరిచిన వారిని వివిధ ఉద్యగాలకు ఎంపిక చేశారు. ఎంపికైన వారిలో 19మందికి ఆయా కంపెనీల ప్రతినిధులు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈకార్యక్రమంలో మదర్ థెరిస్సా కాలేజీ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ట్రీనీటి ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ వి.అశోక్, అఖిల భారత యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్ యాదవ్, ట్రస్ట్ గౌరవ అద్యక్షులు ఓదెల యాదవ్, ట్రస్ట్ ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు యాదవ్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్,కో ఆర్టినేటర్స్ బ్రైటెన్ సిల్వ్ ఇన్స్టిట్యూట్ ఇంఛార్జీ నరేష్, కార్తీకేయ హెచ్‌ఆర్ సోల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కార్తీకేయ, పాల్గొన్నారు.

## సమ సమాజ స్థాపన పోరాట యోధుడు పూలే

- **బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్**



పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 28 అక్షరం న్యూస్
బహుజనులకు విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహానీయుడు, సమసమాజ స్థాపకుడు జ్యోతిభాపూలే అని పెద్దపల్లి బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా కొండి సతీష్ మాట్లాడుతూ... సమసమాజం, సమానత్వం కోసం పోరాడిన యోధుడు పూలే అన్నారు. శ్రమ జీవులు, రైతులు, మహిళలు, బాలికలు అణగారిన వర్గాల వారి అభ్యున్నతికి తోడ్పాటును అందించాడని కొనియాడారు. తన భార్యనే తొలి ఉపాధ్యాయురాలిగా చేసి మహిళల విద్యకు పునాధివేసిన మహానీయుడు పూలే అని కీర్తించారు. మహిళలకు చదువు అక్కరలేదని, భావిస్తున్న సమయంలో భారత దేశ చరిత్రలోనే మొదటి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసింది పూలే దంపతులేనని కొనియాడారు. 'సత్య శోధక సమాజం'ను ఏర్పాటు చేసి సమాజంలో అంటరానితనం, కుల వివక్ష, అంధ విశ్వాసాలపై పోరాటం చేసి ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి అని అభివర్ణించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ పూలే మార్గంలోనే నడిచి దేశానికి అతి గొప్పదైన రాజ్యాంగాన్ని అందించారన్నారు. పూలే చూపిన మార్గాన్ని అనుసరించి బీసీలు హక్కులు, రిజర్వేషన్ల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ బీ జేఏసీ జిల్లా కన్వీనర్లు, కో కన్వీనర్లు బొల్లం భూమేష్, అబ్దుల్ మాలిక్, సలేంద్ర కొమురయ్య, అంజయ్య, భూమయ్య, కోమిటిపల్లి సధానందం, కోమిటిపల్లి రాజేందర్, అలువాల రాజేందర్, ఆకుల స్వామి వివేక్ పటేల్, రవీంధర్, శ్రీనివాస్, కిరణ్, శ్రీనివాస్, బొడ్డుపల్లి రామ్మూరి తదితరులు ఉన్నారు.

## రైతు సంఘం, (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో జ్యోతి బాబు పూలే వర్ధంతి వేడుకలు



మహబూబాబాద్/కేసముద్రం /నవంబర్ 28/అక్షరం న్యూస్ :-


కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం( ఏఐకేఎస్) కేసముద్రం ఏఐకేఎస్మండల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి అర్పించడం జరిగింది.రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మార్తినేని పాపారావు మాట్లాడుతూ, భారత సమాజంలో సమానత్వం సామాజిక న్యాయం విద్య మహిళా సాధికారత అణగారిన వర్గాల కోసం నిరంతరం పోరాడిన సామాజిక సంస్కరణలకు నాందికర్త బడుగు బహుజనోద్ధారకుడు మహాత్మ జ్యోతిబాపూలే ఆదర్శాలను ఆశయాలను నేటి తరానికి తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం కేసముద్రం మండల అధ్యక్ష కార్యదర్శులు నీరు జలంధర్, బొబ్బల యాకోబ్ రెడ్డి, భూమాటి పురుషోత్తం రావు, కల్వల ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## నవయుగ వైతాళికుడు మహాత్మ జ్యోతిబాపు పూలే బండారు నరేందర్



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 28/అక్షరం న్యూస్ :=జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వలలో మహాత్మ జ్యోతిబాపూలే 135 వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మాట్లాడుతూ మధ్యయుగపు చీకటి కాలంలో మూఢనమ్మకాలకు ,బాల్యవివాహాలకు, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు పూలే అని తెలిపారు. పూలే అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం తమ జీవితాంతం కృషిచేసిన మహనీయులన్నారు, ఆనాటి కాలంలో ఎందరుకో విద్యాప్రదాత మహాత్మా జ్యోతిబాపూలే అని కొనియాడారు. సమాజ మార్పు కోసం, పరితపించారు. సమ సమాజ స్థాపన కోసం తన భార్య అయిన సావిత్రిబాయి పూలే తో కలిసి కృషి చేయడం అమోఘమని పేర్కొన్నారు. విద్యార్థులు ఇలాంటి మహనీయుల జీవిత చరిత్రలను చదివి స్ఫూర్తి పొందాలని సూచించారు.వారి ఆశయాల సాధన కోసం పనిచేయాలని.. అప్పుడే, మహనీయులకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం బి. సత్యనారాయణ, తండ సదానందం, వి నాగేందర్, ఆర్ బిక్షపతి ,ఎం యాకాంబరం,వి రాజేంద్ర చారి, బి.బాలషోరెడ్డి, మార్గం శ్రీనివాస్, కే పార్వతి, ఎండి జుబేర్ అలీ, వి రాము, ఫిజికల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్ కొప్పుల శంకర్, లింగయ్య, రాధ,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి బాబు రావు పూలే వర్ధంతి వేడుకలు



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 28/అక్షరం న్యూస్ :

కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజ్ మాదిగ విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్ పాల్గొని మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఈ రాష్ట్రంలో ఈ దేశంలో అన్నగారిన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన గొప్ప మానవతావాది సామాజిక సంఘసంస్కర్త ఆ మహనీయుని సేవలను స్మరిస్తూ ఘన నివాళులు తెలపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎలుక శ్రీనివాస్, కాలిపాక మహేందర్, బిరు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎనిమిది వందల మెగావాట్ల యూనిట్ క్యాబినెట్

- ఆమోదం తెలపడంపై స్వీట్లు పంపిణీ




జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం బి థర్మల్ పవర్ స్టేషన్లో 800 మెగావాట్ల యూనిట్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర క్యాబినెట్ తీర్మానం చేయడం పట్ల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం గోదావరిఖనిలోని గ్రంథాలయంలో స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎండీ. యాకుబ్ జిల్లా అధికార ప్రతినిధి మాట్లాడుతూ,,

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నిరుద్యోగుల కోసం ఒక పెద్ద ప్రాజెక్టును ఈ ప్రాంతానికి తీసుకురావడం ఇక్కడ ఉన్న నిరుద్యోగులు, విద్యార్థులు ఒక అదృష్టవంతులుగా భావించారు,విద్యార్థులు నిరుద్యోగులు ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని సంతోషం వ్యక్తం చేయడం జరిగింది..ఈ ప్రాంతం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు..ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఎండీ. ఇస్మాయిల్, పి. రాజు, కిషోర్, హరీష్, జుహీబ్ మరియు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా మహాత్మ జ్యోతి బాబు పూలే వర్ధంతి వేడుకలు



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 28/అక్షరం న్యూస్ :-

మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతి కార్యక్రమాన్ని కల్వల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించనైనది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి మాట్లాడుతూ దాదాపు 150 సంవత్సరాల క్రితం అణగారిన వర్గాల కొరకు విద్యాభివృద్ధి కొరకు సామాజిక చైతన్యం కొరకు సంఘసంస్కర్తగా పనిచేసినటువంటి మహోన్నతమైన వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు. ఆయన ఆలోచనలను రచనలను ఆచరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపి, స్వరూప,హరికృష్ణ,కృష్ణ,శ్రీదేవి, మోహనకృష్ణ,షైనాబి,దీప పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల పోటీ చేసే అభ్యర్థులకు వెంటనే సర్టిఫికెట్స్ ఇవ్వాలి

- మీ సేవలో సర్వర్ డౌన్ సమస్యను వెంటనే పరిష్కరించాలి
- పెండ్యాల రమేష్
- పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు




జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక సంస్థల ఎన్నికలు లో సర్పంచ్ గా వార్డు సభ్యులు గా పోటీలో ఉంటున్న అభ్యర్థులకు సమయం తక్కువగా ఉండడంతో అవసరమైన సర్టిఫికెట్లు ఇవ్వడానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని పివైఎల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల రమేష్ కోరారు. ఎన్నికల నామినేషన్లు వేయడానికి మూడు రోజుల సమయం ఉండడంతో కులం, నివాస ఆదాయం సర్టిఫికెట్ వివిధ సర్టిఫికెట్ల కోసం తిరగడానికి సమయం సరిపోదు అభ్యర్థులు పోటీ చేసే వాళ్లకు ప్రచారం చేసుకునే సమయం కూడా తక్కువ ఉంది సర్టిఫికెట్ల కోసమే తిరగడానికి సమయం ఎక్కువ అవుతుంది అందుకని సర్టిఫికెట్లు జారీ చేయడానికి ప్రత్యేకమైన కౌంటర్స్ పెట్టి ఒకేరోజులా సర్టిఫై చేసి ఇవ్వాలని తాసిల్దార్ ని కోరుతున్నాంమీ సేవలో అప్లై చేసి జిపిఏ ఆర్ఐ ఎమ్మార్వోల సంతకాలయి సర్టిఫికెట్లు తీసుకోవాలంటే రెండు మూడు రోజులు గడుస్తుంది, అధికారులు అందుబాటులో లేకపోతే అభ్యర్థులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. అందుకని అధికార యంత్రాంగం అంతా అందుబాటులో ఉండి అభ్యర్థులకు కావాల్సిన సర్టిఫికెట్లను వెంటనే సర్టిఫై చేసి ఇవ్వాల్సిందిగా ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ విజ్ఞప్తి చేశారు.



## గోదావరిఖని లక్ష్మీనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం




జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని లక్ష్మీనగర్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య భవన్‌లో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి మొత్తం 63 మంది హాజరు కాగా, రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రభాకర్ సమగ్ర పరీక్షలు చేశారు.పరీక్షల అనంతరం 46 మందికి కంటి శస్త్రచికిత్స అవసరంగా తేలగా, అందులో 18 మంది వద్ద అధిక రక్తపోటు మరియు మధుమేహం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. శస్త్రచికిత్స అవసరమైన వారిలో 28 మందిని ప్రత్యేక వాహనంలో రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. వీరికి ఈరోజే రక్తపరీక్షలు పూర్తిచేసి, రేపు ఉదయం శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆపరేషన్లు పూర్తయిన తర్వాత, ఆదివారం గోదావరిఖనికి తిరిగి తీసుకువచ్చే ఏర్పాట్లు చేశారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అనుగం కృష్ణమూర్తి మాట్లాడుతూ, "ప్రజలకు మెరుగైన కంటి చూపు అందించడంలో భాగంగా రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సహకారంతో మా క్లబ్ ద్వారా ఈ సేవ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉంది. శిబిరానికి వచ్చిన వారందరికీ ఉచిత భోజనం ఏర్పాటు చేశాం" అని తెలిపారు.క్లబ్ అధ్యక్షుడు అనుగం కృష్ణమూర్తి, కార్యదర్శి ఆవునూరి శంకర్, ఖజాంచి చొక్కారపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రాంతీయ సమన్వయకర్త రాజేందర్, మండల సమన్వయకర్త నార్ల ప్రసాద్, ఆర్యవైశ్య భవన్ అధ్యక్షుడు నటరాజశేఖర్, వీరేశం, మామిడిపెల్లి శ్రీధర్, కొమురవెల్లి సుధాకర్, గోపాల్ రావు, కోదాటి ప్రవీణ్, కొలిపాక సతీష్, చిదురాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాల సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు బాపూలే వర్ధంతి



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

137వ మహాత్మ శ్రీ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం మాల సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ గోదావరిఖని ఆఫీసు లో మాల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మాలెం మధు ఆధ్వర్యంలో వర్ధంతి జరిగింది. జ్యోతిరావు పూలే చిత్రపటానికి జనరల్ సెక్రెటరీ మరి ఐలయ్య,ఉపాధ్యక్షులు దాసరి రామస్వామి,పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు మాలెం మధు, దేవా వెంకటేశం, ముక్క సుదర్శన్, పులి మోహన్, జన విజ్ఞాన పరిషత్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఎరుకల లక్ష్మణరావు, మాజీ కార్పొరేటర్ భకీ కిషన్ రావు వీరితోపాటు పిట్టల వెంకటి, నూకల మొండి, కడమండ శ్రీహరి, లంక అశోక్, బొమ్మక వెంకటేశ్వర్లు, బొమ్మక రాజలింగు, గాదం మల్లేష్, శీలము వెంకటయ్య, మద్దెల వెంకటి, బొమ్మక సమ్మయ్య, వీరితోపాటు మాల సంఘం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## గోనె సంచిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం!



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 28/అక్షరం న్యూస్ :జమ్మికుంట మండలంలోని శంభునిపల్లె గ్రామ శివారులో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమవడం స్థానికంగా సంచలనం సృష్టించింది.పోలీసుల అంచనా ప్రకారం, మృతి చెందిన వ్యక్తి వయస్సు సుమారు 30 సంవత్సరాలు ఉంటుంది. మృతదేహాన్ని గుర్తుతెలియని దుండగులు ఎక్కడో హత్య చేసి, గోనె సంచిలో కట్టి, అనంతరం వాహనంలో తీసుకువచ్చి శంభునిపల్లె శివారులో పడేసినట్లు తెలుస్తోంది.కేసు నమోదు, దర్యాప్తు ప్రారంభం ఘటనపై జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో మృతదేహాన్ని పరిశీలించి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. హత్యకు గురైన వ్యక్తిని గుర్తించేందుకు ఈ దారుణానికి పాల్పడిన నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.గుర్తుతెలియని ఈ మృతదేహాన్ని ఎవరైనా గుర్తించినట్లయితే జమ్మికుంట పోలీసులకు సమాచారం అందించగలరని అధికారులు కోరారు.ఏసిపి హుజూరాబాద్: 8712670733,సీఐ జమ్మికుంట: 8712670766,ఎస్ఐ జమ్మికుంట: 8712551164 లకు సంప్రదించండి..

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609